ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.31.05.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. నిష్పక్షపాతమైన ఓటర్ల జాబితా ఉంటేనే ఎన్నికలు న్యాయంగా జరుగుతాయని ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్ అన్నారు.

2. వైద్య సాంకేతిక టెక్స్ టైల్స్, ఆరోగ్య రంగాలు దేశ స్వయంసమృద్ధిని పెంపొందించడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు.

3. ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది.

4. ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లో జరిగే ఫైనల్ మ్యాచ్‌లో - గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది.

--------------------------------

**EC - COUNSELS CONFERENCE**

కేంద్ర ఎన్నికల సంఘం నిన్న న్యూఢిల్లీలో "భారత ఎన్నికల సంఘం న్యాయవాదుల జాతీయ సదస్సు 2026"ను నిర్వహించింది. ఈ సదస్సును ప్రారంభిస్తూ ప్రధాన ఎన్నికల కమిషనర్ జ్ఞానేష్ కుమార్.. నిష్పక్షపాతమైన ఓటర్ల జాబితా ఉంటేనే ఎన్నికలు న్యాయంగా జరుగుతాయని అన్నారు. ఓటర్ల జాబితా నిర్వహణలో బూత్ స్థాయి అధికారులు, ఏజెంట్లు సైనికుల్లాంటి వారని అన్నారు. ఇటీవల అస్సాం, కేరళ, పుదుచ్చేరి, తమిళనాడు, పశ్చిమ

బెంగాల్ రాష్ట్రాలలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో నెలకొన్న తీవ్రమైన పోటీని కూడా ఆయన ప్రముఖంగా ప్రస్తావించారు. దేశవ్యాప్తంగా ఉన్న వివిధ న్యాయస్థానాలలో కమిషన్ తరపున వాదనలు వినిపిస్తూ అంకితభావంతో కృషి చేస్తున్న న్యాయవాదులను ఆయన అభినందించారు. ఈ సదస్సులో సుప్రీంకోర్టు, దేశంలోని వివిధ హైకోర్టులలో ఎన్నికల సంఘం తరపున ప్రాతినిధ్యం వహిస్తున్న న్యాయవాదులతో పాటు, ప్రధాన ఎన్నికల అధికారులు, కమిషన్ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

**NSD**

------------------------------

**GIRIRAJ-AP**

మెడికల్ టెక్స్ టైల్స్, టెక్నికల్ టెక్స్ టైల్స్, హెల్త్ టెక్నాలజీ రంగాలు దేశ స్వయంసమృద్ధిని, ప్రపంచ స్థాయి పోటీతత్వాన్ని పెంపొందించడానికి అపారమైన సామర్థ్యాన్ని కలిగి ఉన్నాయని కేంద్ర జౌళి శాఖ మంత్రి గిరిరాజ్ సింగ్ అన్నారు. నిన్న విశాఖపట్నంలోని ఆంధ్రప్రదేశ్ మెడ్‌టెక్ జోన్ ను మంత్రి సందర్శించారు. అక్కడ ఆయన వైద్య పరికరాల తయారీ విభాగాలు, పరిశోధన, ఆవిష్కరణ కేంద్రాలు, ఇతర కీలక పారిశ్రామిక మౌలిక సదుపాయాలను సమీక్షించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిరాజ్ సింగ్.... దేశాన్ని ప్రపంచస్థాయి తయారీ, ఆవిష్కరణల హబ్‌గా మార్చేందుకు ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని అన్నారు. ఈ ప్రయత్నాలు 'మేక్ ఇన్ ఇండియా', 'ఆత్మనిర్భర్ భారత్' సంకల్పానికి అనుగుణంగా ఉన్నాయని పేర్కొన్నారు. AMTZలోని వసతులు హెల్త్ కేర్ టెక్నాలజీ, అధునాతన తయారీ రంగాలలో దేశానికి పెరుగుతున్న బలాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. దేశీయ ఉత్పత్తిని పెంచడానికి, ప్రపంచ మార్కెట్లలో దేశ స్థానాన్ని బలోపేతం చేయడానికి ఈ రంగం అవకాశాలను అందిస్తుందని మంత్రి అభిప్రాయపడ్డారు.

**NSD**

------------------------------

**VAISHNAW-NOIDA**

ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంలో కీలకమైన లిథియం బ్యాటరీలు, శాశ్వత అయస్కాంతాలను దేశంలోనే తయారు చేయాలని, ఈ సాంకేతికతను స్వదేశీయులే అభివృద్ధి చేయాలన్నదే ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆకాంక్ష అని ఎలక్ట్రానిక్స్, ఐటీ శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ తెలిపారు. నిన్న గ్రేటర్ నోయిడాలోని సూరజ్‌పూర్‌లో ఉన్న 'లోహుమ్' పరిశ్రమను ఆయన సందర్శించారు. స్థిరమైన ఖనిజాలు, అధునాతన పదార్థాలను ఉత్పత్తి చేస్తున్న ఈ స్టార్టప్ కంపెనీ, ప్రధానమంత్రి లక్ష్యానికి అనుగుణంగా క్లిష్టమైన సాంకేతికతను విజయవంతంగా అభివృద్ధి చేసిందని మంత్రి అభినందించారు.

**S/B – ASHWINI VAISHNAV**

**NSD**

------------------------------

**WHO HEAD- CONGO**

ప్రపంచ ఆరోగ్య సంస్థ WHO డైరెక్టర్ జనరల్ టెడ్రోస్ అధనామ్ నిన్న తూర్పు కాంగోలోని బునియాకు చేరుకున్నారు. టెడ్రోస్ అక్కడ ఉన్న ఒక చికిత్సా కేంద్రాన్ని సందర్శించడంతో పాటు, స్థానిక అధికారులు, ఆరోగ్య కార్యకర్తలు, ఎబోలా వ్యాధి ప్రభావిత కుటుంబాలను కలుసుకుంటారు. వైరస్ వ్యాప్తికి కేంద్ర బిందువుగా ఉన్న ఈ ప్రాంతంలో అవసరమైన అన్ని రకాల సహాయ సహకారాలను అందించడమే తమ మొదటి ప్రాధాన్యత అని ఆయన పేర్కొన్నారు. కాంగోలో 906 ఎబోలా అనుమానిత కేసులు, 223 అనుమానిత మరణాలు నమోదైనట్లు ఆరోగ్య అధికారులు తెలిపారు. కాగా, పొరుగు దేశమైన ఉగాండాలో తొమ్మిది కేసులు, ఒక మరణం ధృవీకరించబడింది. ఈ వ్యాధి వ్యాప్తికి బుందిబుగ్యో వైరస్ కారణమని, దీనికి ఇప్పటివరకు ఎలాంటి టీకా లేదా చికిత్స అందుబాటులో లేదని తెలిపారు.

**NSD**

------------------------------

**MYANMAR PRESIDENT-DELHI**

మయన్మార్ అధ్యక్షుడు యు మిన్ ఆంగ్ ఐదు రోజుల పర్యటన నిమిత్తం నిన్న సాయంత్రం న్యూఢిల్లీ చేరుకున్నారు. కేంద్ర విదేశాంగ శాఖ సహాయ మంత్రి కీర్తి వర్ధన్ సింగ్ ఆయనకు విమానాశ్రయంలో ఘన స్వాగతం పలికారు. అంతకుముందు, నిన్న మయన్మార్ అధ్యక్షుడు బీహార్‌లోని గయను సందర్శించి, మహాబోధి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట పలువురు క్యాబినెట్ మంత్రులు, ఉన్నత స్థాయి ప్రతినిధి బృందం ఉంది. యు మిన్ ఆంగ్ మయన్మార్ అధ్యక్షుడి హోదాలో భారత్ లో పర్యటించడం ఇదే తొలిసారి.

నిన్న సాయంత్రం విదేశాంగ మంత్రి డాక్టర్ ఎస్. జైశంకర్, యు మిన్ ఆంగ్ తో సమావేశమయ్యారు. ఇరు దేశాల మధ్య ఉన్న సుదీర్ఘ ద్వైపాక్షిక సహకారాన్ని మరింత బలోపేతం చేయడంపై మయన్మార్ అధ్యక్షుడు కనబరిచిన సానుకూల దృక్పథాన్ని డాక్టర్ జైశంకర్ అభినందించారు. మయన్మార్ అధ్యక్షుడు రేపు ప్రధానమంత్రి మోదీతో చర్చలు జరుపుతారు. మంగళవారం ముంబైని సందర్శిస్తారు. అక్కడ ఆయన వ్యాపార, పారిశ్రామిక ప్రముఖులతో పరస్పర చర్చలు జరపడంతో పాటు వివిధ ప్రాంతాలను సందర్శిస్తారు.

**NSD**

-------------------------------

**MANN KI BAAT**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ తన మనసులోని ఆలోచనలను దేశ, విదేశాల ప్రజలతో పంచుకునే మన్ కీ బాత్ ప్రసంగం ఈ ఉదయం 11 గంటలకు ఆకాశవాణిలో ప్రసారం అవుతుంది. ఇది ప్రతినెలా ప్రసారమయ్యే రేడియో కార్యక్రమంలో 134 సంచిక. ఈ కార్యక్రమం ఆకాశవాణి, దూరదర్శన్ మొత్తం నెట్వర్క్, AIR న్యూస్ వెబ్సైట్, కేంద్ర సమాచార, ప్రసార శాఖ YouTube ఛానెళ్లలో కూడా ప్రత్యక్ష ప్రసారం అవుతుంది. హిందీ ప్రసంగం ముగిసిన వెంటనే తెలుగు అనువాదం ప్రసారం అవుతుంది.

**NSD**

-------------------------------

**PUNE-OPERATION SINDOOR**

భారత సాయుధ దళాలు అత్యంత అప్రమత్తంగా ఉన్నాయని, అవసరమైతే 'ఆపరేషన్ సింధూర్ 2.0'కు సిద్ధంగా ఉన్నాయని భారత సైన్యాల ప్రధాన అధికారి జనరల్ ఉపేంద్ర ద్వివేది తెలిపారు. పుణె ఎన్డీయే 150వ కోర్సు ప్యాసింగ్ అవుట్ పరేడ్‌లో ఆయన మాట్లాడుతూ... ఆపరేషన్ సింధూర్ దేశ దృఢ సంకల్పాన్ని, సాయుధ దళాల సమన్వయాన్ని నిరూపించిందని చెప్పారు.

**S/B – GENERAL UPENDRA DWIVEDI**

**NSD**

**-------------------------------**

**IPL FINAL**

ఐపీఎల్ క్రికెట్‌లో భాగంగా ఈరోజు అహ్మదాబాద్‌లోని నరేంద్ర మోదీ స్టేడియంలో జరగే 2026 సీజన్ ఫైనల్ మ్యాచ్‌లో గుజరాత్ టైటాన్స్, రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరుతో తలపడుతుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**-------------------------------**

**BADMINTON SINGAPORE OPEN**

బ్యాడ్మింటన్‌లో, భారత పురుషుల డబుల్స్ జంట సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి ఈరోజు జరిగే సింగపూర్ ఓపెన్ ఫైనల్‌లో ఇండోనేషియాకు చెందిన ముహమ్మద్ షోహిబుల్ ఫిక్రీ - ఫజర్ అల్ఫియాన్ జోడీతో తలపడుతారు. మే 2024లో థాయిలాండ్ ఓపెన్ గెలిచిన తర్వాత భారత జోడీ ఇప్పటివరకు మరో టైటిల్ సాధించలేదు.

**NSD**

**-------------------------------**

**EVE IMD WEATHER**

ఆంధ్రప్రదేశ్, గుజరాత్, కేరళ, మాహే, లక్షద్వీప్, దేశంలోని ఈశాన్య ప్రాంతాలలో ఈరోజు భారీ వర్షాలు కురుస్తాయని భారత వాతావరణ శాఖ తెలిపింది. రాబోయే రెండు రోజుల్లో ఒడిశా, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్, మధ్యప్రదేశ్‌లలో కూడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని ఆ శాఖ పేర్కొంది.

**NSD**

-------------------------------

**SHUKLA 31.05.2026**
**MYANMAR PRESIDENT-DELHI**

President of Myanmar U Min Aung Hlaing arrived in New Delhi yesterday evening on a five-day visit to India. Union Minister of State for External Affairs Kirti Vardhan Singh received him at the airport. Earlier yesterday, President of Myanmar visited Gaya in Bihar and prayed at Mahabodhi temple. He is accompanied by a high-level delegation comprising several Cabinet Ministers, senior officials and business leaders. This is the first visit of President U Min Aung Hlaing to India in his current capacity.

External Affairs Minister Dr S Jaishankar called on Mr Hlaing yesterday evening. In a social media post, Dr Jaishankar appreciated Myanmar President's positive sentiment towards deepening the longstanding bilateral cooperation. He said that he is looking forward to the meeting of Mr Hlaing with Prime Minister Narendra Modi to advance the partnership for peace, progress and prosperity.

The visiting dignitary will hold discussions with Prime Minister Modi tomorrow on further strengthening the historical and civilisational ties between the two countries. He will also participate in a business forum.

The Myanmar President will also travel to Mumbai on Tuesday for business and industry interactions and site visits.

**CB/ANUPAM/SAMARTH/0437**

**PARAS EP-II 30.05.2026**
**WHO HEAD- CONGO**

World Health Organization Director-General Tedros Adhanom Ghebreyesus reached eastern Congo's Bunia today, which is the epicenter of a rare type of Ebola virus outbreak that continues to spread despite better-organised health facilities and freshly arrived aid.

Mr. Tedros is expected to visit a treatment center and meet local authorities, health workers and affected families. He said the priority is to provide all necessary support at its outbreak's epicenter.

Health authorities have reported 906 suspected Ebola cases and 223 suspected deaths in Congo, while neighboring Uganda has confirmed nine cases and one death. The outbreak involves the Bundibugyo strain of Ebola, for which there is no approved vaccine or treatment.

**NANDINI/PTI/2109HRS**

**SHUKLA MP-II 31.05.2026**

**IPL FINAL**

In IPL Cricket, Gujarat Titans will be up against defending champions Royal Challengers Bengaluru in the final of 2026 season at Narendra Modi Stadium in Ahmedabad today. The match is scheduled to begin at 7:30 PM. A report:

**MANIK/NET/0500**

**SHUKLA MP-II 31.05.2026**

**BADMINTON SINGAPORE OPEN**

In Badminton, India's men's doubles pair of Satwiksairaj Rankireddy and Chirag Shetty will take on the Indonesian duo of Muhammad Shohibul Fikri and Fajar Alfian in the final of the Singapore Open today. The Indian pair is yet to win a title since clinching the Thailand Open in May 2024.

Satwiksairaj and Chirag defeated the world No. 1 South Korean pair of Seo Seung-jae and Kim Won-ho 21-19, 21-18 in the semi-finals. The victory was particularly significant as the world No. 4 Indian duo snapped the 34-match winning streak of Kim and Seo. In the other men's doubles semi-final, the Indonesian pair defeated China's Liang Wei Keng and Wang Chang in straight games, 23-21, 21-4.

Satwiksairaj and Chirag have reached their second consecutive final

after finishing runners-up at the Thailand Open two weeks ago.

The Singapore Open is a prestigious annual BWF World Tour Super 750 tournament held at the Singapore Indoor Stadium.

**MANIK/NET/0427**

**PARAS NP-I 30.05.2026**

**EC - COUNSELS CONFERENCE**

Election Commission today convened a National Conference of Election Commission of India counsels 2026 in New Delhi to further strengthen its legal framework. Inaugurating the conference, Chief Election Commissioner Gyanesh Kumar said that fair rolls lead to fair polls. He also hailed Booth level officers and Booth level agents as the foot soldiers of electoral roll management. He also highlighted the high level of contestation during the recent Assembly elections in Assam, Kerala, Puducherry, Tamil Nadu and West Bengal. He commended the counsels for their dedicated efforts in representing the Commission before courts across the country.

The Conference was attended by advocates representing the Commission before the Supreme Court and various High Courts across the country, along with CEOs and senior officials of the Commission.

**<><>ANAND/DIPENDRA/2119**

**PARAS EP-I**
**30.05.2026**

**EVE IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Andhra Pradesh, Gujarat, Kerala, Mahe, Lakshadweep, and North Eastern parts of the country tomorrow. Heavy rainfall is also expected over Odisha, Tamil Nadu, Puducherry, Karaikal and Madhya Pradesh during the next two days. The Weather Agency predicted Thunderstorm accompanied with Hailstorm over East Rajasthan, Himachal Pradesh, Uttarakhand and Vidarbha tomorrow. While thunderstorm accompanied by lightning and gusty winds are expected over Delhi, Haryana, Chandigarh, Punjab, Uttar Pradesh, Bihar, and Gangetic West Bengal tomorrow. Similar weather conditions have been predicted for Jharkhand, Karnataka, Konkan, Goa,

Maharashtra, Marathwada, Rayalaseema, Telanagana and Andaman and Nicobar Islands during the next two days.

According to the met department, a gradual fall in maximum temperatures by two to four degrees Celsius is expected over Central India during the next two days.

For Delhi, IMD has forecast partly cloudy sky tomorrow. The maximum temperature is expected to reach 36 to 38 degrees Celsius while the minimum temperature is expected to hover around 22 to 24 degrees Celsius in the national capital tomorrow.

**<><>ANUPAM/SAMARTH/1927 HRS**

**PARAS::MEENU** **EP-I**
**30.05.2026**
**GIRIRAJ-AP**

Union Textiles Minister Giriraj Singh said, the medical textiles, technical textiles and health technology sectors hold immense potential to enhance India's self-reliance and global competitiveness.

The minister today visited the Andhra Pradesh MedTech Zone (AMTZ) in Visakhapatnam, where he reviewed medical device manufacturing units, research and innovation centres, and other key industrial infrastructure.

Speaking on the occasion, Mr. Singh said, the Central Government is continuously working under the leadership of Prime Minister Narendra Modi to establish India as a global manufacturing and innovation hub. He said, these efforts are in line with the vision of 'Make in India' and 'Atmanirbhar Bharat'.

Mr. Singh said, the facilities at AMTZ reflect India's growing strengths in healthcare technology and advanced manufacturing. He added that the sector offers significant opportunities to boost domestic production and strengthen the country's position in global markets.

During the visit, the minister inaugurated a Medical Textiles Testing Lab. He also inspected advanced facilities related to medical devices, diagnostics, sterilisation, 3D printing, surgical instruments and biomaterials manufacturing.<>

**Allu Murali, Vijayawada,MAIL,1935 HRS.**

**SHUKLA** **MP-I** **31.05.2026**

**PM - MANN KI BAAT**

Prime Minister Narendra Modi will share his thoughts with the people of the country and abroad in the Mann Ki Baat programme on Akashvani at 11 AM today. It will be the 134th episode of the monthly radio programme.

The programme will be broadcast across the entire Akashvani and Doordarshan network, the AIR News website, and the Newsonair mobile app. It will also be live-streamed on the YouTube channels of AIR News, DD News, the PMO, and the Ministry of Information and Broadcasting. Akashvani will broadcast the programme in regional languages immediately after the Hindi broadcast.

**CB/ANUPAM/0410**

**VAISHNAW-NOIDA**

Electronic and IT Minister Ashwini Vaishnaw today visited LOHUM in Surajpur in Greater Noida which is producing sustainable critical minerals and advanced materials. Speaking to media, Mr Vaishnaw said, lithium batteries and permanent magnets play a crucial role in several modern technologies and Prime Minister Narendra Modi envisions that this should be be manufactured in India and its technology should be be developed domestically. He said, in alignment with this vision, a young startup named LOHUM has successfully developed a complex technology.

**(BYTE : ASHWINI VAISHNAW)**